## బతుకమ్మ, దసరా పండుగలు..

- కిటకిటలాడుతున్న బట్టల షాపులు
- సందడిగా మారిన రామాయంపేట

# సందడే సందడి

రామాయంపేట, అక్టోబర్ 16 : బతుకమ్మ, దసరా పండుగల సీజన్ ప్రారంభం కావడంతో దుకాణాలన్నీ కొనుగోలు దారులతో కిటకిటలాడుతున్నాయి. మరో వారం రోజుల్లో పండుగలు రానుండటం విద్యార్థులు, ఉద్యోగులకు సెలవులు కావడంతో మార్కెట్‌లు కిక్కిరిసి పోతున్నాయి. రామాయంపేట పట్టణంలోని మహంకాళి, రాజేంద్ర నగర్, సిద్దిపేట చౌరస్తా, తెలంగాణ తల్లి విగ్రహాల్లో ఉన్న షాపుల్లో ఎటు చూసినా జనాలతో పండుగ వాతావరణం కనిపిస్తున్నది. ముఖ్యంగా జనాల చూపంతా కొత్త బట్టలు కొనేందుకు రామాయంపేట పరిసర ప్రాంతాలైన నిజాంపేట, చిన్న శంకరంపేట, నార్సింగి,దౌల్తాబాద్, భిక్కనూరు, బీబీపేట మండలాల నుంచి తరలి వస్తున్నారు.పట్టణంలో రెండు రోజుల నుంచి బట్టల దుకాణాలతో పాటు బ్యాంగిల్స్, చెప్పుల షాపులు, జనరల్‌స్టోర్స్, బంగారు తదితర దుకాణాలన్నీ కిటకిటలాడుతున్నాయి. వ్యాపార సంస్థల్లో గిరాకులు ఎక్కువ ఉండడంతో పట్టణమంతా విక్రయదారులతో సందడి సందడిగా మారింది.



బట్టలషాప్‌లో కిక్కిరిసిన కొనుగోలుదారులు





కొనుగోలు దారులతో సందడిగా సిద్దిపేట చౌరస్తా

# ఘనంగా బతుకమ్మ సంబురాలు



చిన్నశంకరంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మెదక్ లో బతుకమ్మ అడుతున్న చిన్నారులు

చిన్నశంకరంపేట, అక్టోబర్16 : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం మహిళలు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గ్రామంలో ప్రధాన వీధుల్లో బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరవుల్లో నిమజ్జనం చేశారు.

### సంబురంగా పల్లెల్లో..

మెదక్ రూరల్, అక్టోబర్ 16 : మండలంలోని రాయిన్‌పల్లి, పాతూరు,పేరూరు, జానకంపల్లి బాలనగర్ ఆయాగ్రామాల్లో సోమవారం ప్రధాన కూడళ్లలో మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. ఆనంతరం నిమజ్జనం చేశారు.

### చేగుంటలో..

చేగుంట, అక్టోబర్ 16 : బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకోంటున్నారు. సోమవారం చేగుంట మండలకేంద్రమైన చేగుంట, నార్సింగితో పాటు వివిధ గ్రామాల్లో మహిళలు, చిన్నారులు గునుగు, తంగెడతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, గ్రామ చావిడి వద్దకు తీసుకెళ్లి బతుకమ్మ ఆడారు. అనంతరం ఊర చెరువులో నిమజ్జనం చేశారు.



చేగుంటలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు





చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, బతుకమ్మలను నిమజ్జనానికి తీసుకెళ్తున్న చిన్నారులు

## ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలి

**శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్ గౌడ్**



శ్రీగురుపీఠం బాలాలయంలో స్వామీజీల చిత్రపటాలతో శివకుమార్‌గౌడ్, భక్తులు

శివ్వంపేట, అక్టోబర్ 16 : శివ్వంపేట మండలం గూడురులో గల పాత సాయిమందిరం నుంచి నూతనంగా నిర్మించే శ్రీగురుపీఠం బాలాలయంలోకి శ్రీగురుపీఠం ట్రస్టు ఎండీ, వేద పండితులు వేంకటేశ్వరశర్మ వేద మంత్రోచ్చారణలు, సాయి భజనల మధ్య శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం స్వామీజీల చిత్రపటాలను తరలించారు. ఈ సందర్భంగా గూడురు గ్రామంలో ప్రతి వీధిలో షిర్డీ సాయినాథ, భగవాన్ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ చిత్రపటాలను ఊరేగింపుగా శ్రీగురుపీఠం బాలాలయానికి తరలించారు. అనంతరం శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్ శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ కొత్తపేట యాదాగౌడ్, ట్రస్టు సభ్యులు మారెళ్ల మోహన్‌రావు, సూర్యం కుమార్‌గౌడ్, రాజ్యం భిక్షపతి యాదవ్, కొత్తగొల్ల యాదయ్య, భీమనపల్లి మురళి, పోచాగౌడ్, పోల్దాస్ వెంకటస్వామి, బేగరి నర్సయ్య తదితరులు ఉన్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

నర్సాపూర్,అక్టోబర్ 16 : నవంబర్ 7న హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని హోలియదాసరి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శాఖమూరి యాదగిరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 7న అలంపూర్ నుంచి ప్రారంభమై,నవంబర్ 7న చలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు శాఖమూరి జగన్, గుంటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయి..

**చేగుంట మండల బీఆర్ఎస్ కమిటీ సభ్యులు**



చేగుంటలో మాట్లాడుతున్న మండల బీఆర్ఎస్ కోర్ కమిటీ సభ్యులు

చేగుంట, అక్టోబర్ 16 : మండల నాయకుడు వెంగళ్‌రావును బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో అలాంటి వ్యక్తిని బీజేపీ నాయకులు డబ్బులు పెట్టి కొనుగోలు చేసుకున్నారని చేగుంట మండల బీఆర్ఎస్ కోర్ కమిటీ సభ్యులు ఆరోపించారు. మండలకేంద్రమైన చేగుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎవరెన్ని అవాకులు, చెవాకులు మాట్లాడినా దుబ్బాక ప్రజలు గమనిస్తున్నారని, పనిచేసే నాయకుడికే పట్టం కడతారని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, చేగుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనక్ ప్రవీన్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.



చేగుంట మండలం వడియారం అపోలోట్యూబ్ పరిశ్రమ వద్ద సోమవారం పలువురు కార్మికులు సీఐటీయూ సంఘానికి రాజీనామా చేసి, బీఎంఎస్‌లో చేరి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రాజ్‌వర్మ, బీఎంఎస్ కార్మిక సంఘం మెదక్ జిల్లా ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి,కన్వీనర్ సతీష్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తోట నర్సింహరెడ్డి, ప్రదీప్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, గణపతి, ఆరిబ్బల్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు. **-చేగుంట, అక్టోబర్16**